

APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com


భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత 3లో


సంక్రాంతికి ప్రత్యేక బస్సులు 3లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 01-01-2025 | సంపుటి : 15 | సంచిక : 171 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



# నో అరెస్ట్!

- ఫార్ములా - ఈ రేసు కేసులో మధ్యంతర ఉత్తర్వులు కొనసాగింపు
- మాజీ మంత్రి కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ముగిసిన విచారణ
- తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దన్న ఉన్నత న్యాయస్థానం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఫార్ములా–ఈ రేస్ కేసులో ఏసీబీ దాఖలు చేసిన కేసును క్వాష్ చేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఫార్ములా–ఈ రేస్ కేసులో ఏసీబీ దాఖలు చేసిన కేసును క్వాష్ చేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ఏసీబీకి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తీర్పు వచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది. గతంలో కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. ఫార్ములా ఈ–కారు రేసింగ్ కేసులో తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే! పిటిషన్‌పై జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ నేడు మంగళవారం విచారణ జరిపింది. కేటీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. ఈ కేసులో కేటీఆర్‌కు సెక్షన్ 409 వర్తించదని, ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో నిధుల దుర్వినియోగం జరుగలేదని స్పష్టం చేశారు. సొంత ప్రయోజనాలకు ఆ నిధులను కేటీఆర్ వాడుకోలేదని మొత్తం వ్యవహారంలో కేటీఆర్ ఒక్క రూపాయి లబ్ధి

మిగతా 3వ పేజీలో...

## తెలంగాణకు కేంద్ర బలగాలు

- కూంబింగ్ ఆపరేషన్‌కు కేంద్రం నిర్ణయం
- ఆపరేషన్ కగార్‌కు తెలంగాణ సేఫ్ జోన్
- క్రాస్ బార్డర్ ఆపరేషన్లకు సిద్ధమైన కేంద్రం
- సమాచారం లేదంటున్న తెలంగాణ పోలీసులు

3లో




## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

- రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ
- యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చ
- సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ

3లో



## రేవంత్ ప్రతీకారానికి పరాకాష్ఠ!

- ఫార్ములా-ఈ కేసుపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ధ్వజం
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు, చర్యలపై ఖండన
- పాలనాపరమైన ప్రతీకారానికి, విజ్ఞతకు మధ్య ఘర్షణ
- అధికార దుర్వినియోగానికి ఉదాహరణగా అభివర్ణన

3లో



## కొండా దంపతులే రక్ష!

- వరంగల్ వాసి కుమ్మరి రఘువీర్ ఆవేదన
- కేడల జనార్ధన్ నుండి రక్షణ కోరుతూ విన్నపం
- నగరంలో కలకలం రేపిన సంఘటన
- జక్కలొద్ది భూముల విషయంలో రాజుకున్న వివాదం
- దాడికి యత్నించిన ఓ వర్గం

3లో








APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 01-01-2025 | సంపుటి : 15 | సంచిక : 171 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

3వ



నా భర్తను చంపేశారు!

3వ




# జనవెరీ హ్యాపీ..!

నూతన సంవత్సర వేడుకలు తెలంగాణవ్యాప్తంగా మిన్నంటాయి. ప్రజలందరూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికేందుకు అర్ధరాత్రి వరకు మెలకువతో ఉన్నారు. పార్టీలు, విందులు అరేంజ్ మెంట్ చేసుకున్నారు. హైదరాబాద్‌లో పబ్‌లు, రిసార్టలలో స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి సంబరంగా గడిపారు. అర్ధరాత్రి 12గంటల దాటగానే హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు కొట్టారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల సందర్భంగా పోలీసులు బందోబస్త్ నిర్వహించారు.

- నీలగిరివార్త, హైదరాబాద్.

## కెటిఆర్‌ను ఎంజాయ్ చేయనీయండి

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు**



**హైదరాబాద్- నీలగిరివార్త :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4వ తేదీల్లో

మిగతా 3వ పేజీలో...

## రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

**విధివిధానాలపై చర్చిస్తున్నాం: మంత్రి తుమ్మల**



**ఖమ్మం- నీలగిరివార్త :** రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట వేయనటువంటి రైతులను తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధ మైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి

మిగతా 3వ పేజీలో...

## ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చా



- ప్రతి ఒక్కరికీ న్యాయంగా పనులు చేయించాలనే తపన
- పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు

**గుంటూరు- నీలగిరివార్త :** ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యల్లమందలో చంద్రబాబు పర్యటించారు. లబ్దిదారులకు పించన్లు పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి.. వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో

మిగతా 3వ పేజీలో...

## నిర్మలమైన గ్రామాల్లో పులి కలకలం

**చిరుత సంచారంతో ప్రజల్లో భయాందోళనలు.. దిలావరపూర్‌లో వాహనదారులకు కనువిందు**



**నిర్మల్ - నీలగిరివార్త :** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్–భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్‌ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.

**ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్–మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో

మిగతా 3వ పేజీలో...

## మహనీయులను అవమానించడం కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే ఉంది : కేటీఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పర్యటనపై కేటీఆర్ మండిపడ్డారు. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరిచే డీఎన్ఏ కాంగ్రెస్‌లోనే ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో మునిగిపోయిన ఈ సమయంలో.. రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లడం ఆశ్చర్యకరంగా ఉందని కేటీఆర్ అన్నారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ చేసిన అవమానాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. తమ పార్టీ, దేశం కోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయులను అమానించడం కాంగ్రెస్‌కు అలవాటే అని విమర్శించారు.

## కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

**డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు 6 నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. జీతాల కోసం నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభు త్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని, కొత్త సంవత్సరం అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# తెలంగాణకు 2వేల కేంద్ర బలగాలు

- కూంబింగ్ ఆపరేషన్‌కు కేంద్రం నిర్ణయం
- ఆపరేషన్ కగార్‌కు తెలంగాణ సేఫ్ జోన్
- క్రాస్ బార్డర్ ఆపరేషన్లకు సిద్ధమైన కేంద్రం
- సమాచారం లేదంటున్న తెలంగాణ పోలీసులు

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** హెూం మంత్రి అమిత్ షా ఛత్తీస్ఘడ్ పర్యటన తర్వాత దండకారణ్యంలో మరింత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతాబలగాలు విస్తృతంగా కూంబింగ్ చేపడుతున్నాయి.రాష్ట్ర సరిహద్దులు దాటి మరి సర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్న నేపథ్యం.తాజాగా 2 వేల మంది భద్రతాబలగాలు చర్లమీదుగా తెలంగాణ అడవుల్లోకి వచ్చి కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించడం సంచలనం రేపుతోంది. వేలసంఖ్యలో కేంద్ర జవాన్లు తెలంగాణ అడవులను జల్లెడ పడుతుండటంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



**ఆపరేషన్ కగార్‌కు తెలంగాణసేఫ్ జోన్**

తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో సైనిక శిబిరాలపై మావోయిస్టులు ఆకస్మిక దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో మావోయిస్టులు తెలంగాణ అడవుల్లోకి ప్రవేశించి సేఫ్ జోన్లను రెక్కీ చేస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆపరేషన్ కగార్ తారాస్థాయికి చేరుతుండటంతో తెలంగాణను సేఫ్ జోన్‌గా మార్చుకునేందుకు మావోయిస్టులు యత్నిస్తున్నా రనే సమాచారంతో కేంద్ర హెూంశాఖ క్రాస్ బార్డర్ ఆపరేషన్స్ చేపడుతోంది.

**క్రాస్ బార్డర్ ఆపరేషన్లకు సిద్ధమైన కేంద్రం**

ఇక ఇటీవల మావోయిస్టుల అడ్డాలో పర్యటించిన అమిత్ షా దండకారణ్యం వ్యాప్తంగా కేంద్రబలగాలు, రాష్ట్ర పోలీసులు సమన్వయంతో పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. అవసరమైతే క్రాస్ బార్డర్ ఆపరేషన్లకు సైతం సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

**సమాచారం లేదంటున్న తెలంగాణ పోలీసులు**

నిజానికి ఒక రాష్ట్ర పోలీసులు బార్డర్ దాటి వెళ్లాలంటే పర్మిషన్ తప్పనిసరి. ప్రత్యేక ఆపరేషన్స్ సమయంలో మాత్రమే క్రాస్ బార్డర్ ఆపరేషన్స్ చేపడుతుంటారు. గతంలో తెలంగాణ పోలీసులు ఛత్తీస్‌గఢ్‌లో ఆపరేషన్లు నిర్వహించగా సోమవారం కేంద్ర బలగాలతో చత్తీస్ గఢ్ బస్తర్ ఫైటర్స్, డీఆర్జఈ, ఎస్టీఎఫ్, మహిళా కమాండోలు దాదాపు 2 వేల మంది తెలంగాణ అడవుల్లోకి వచ్చారు. అయితే దీనిపై స్పందించిన ఛత్తీ గఢ్ పోలీసులు.. స్పెషల్ ఆపరేషన్ కోసమే సరిహద్దులను దాటి వచ్చినట్లు చెబుతున్నారు. మరోవైపు కేంద్ర బలగాల రాకపై తనకు ఎలాంటి సమాచారం లేదని చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజువర్మ చెబుతున్నారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

- రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ
- యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం
- సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రి మండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రి వర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్‌లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది.

## కొండా దంపతులే రక్ష!

- వరంగల్ వాసి కుమ్మరి రఘువీర్ ఆవేదన
- కేడల జనార్ధన్ నుండి రక్షణ కోరుతూ విన్నపం
- నగరంలో కలకలం రేపిన సంఘటన



**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :** తనకు, తన కుటుంబానికి రక్షణగా కొండా దంపతులే నిలవాలని వరంగల్ నగరానికి చెందిన కుమ్మరి రఘువీర్ పేర్కొనడం.. సంచలనానికి దారి తీసింది. వివరాల్లోకి వెళితే.. నగరంలోని కరీమాబాద్ ఏరియా ఉర్సు శివారు జక్కలొద్ది గ్రామంలో టేనాన్సీ మిగులు భూములపై కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. దీని పరిష్కారం కోసం మంగళవారం చర్చించాలని నిర్ణయించుకున్నారు. రంగశాయిపేటలో ఉదయం 11.30 గంటలకు సమయం నిర్ధారించుకున్నారు. అందుకు భిన్నంగా కేడల సాయన్న, శంకేసి వీరయ్య, బత్తిని వీరభద్ర య్య, కేడల మల్లేశం, పోశాల మల్లికార్జున్, సంగ సంజీవ్ హంటర్‌రోడ్డులోని తన ఇంటికి వచ్చి దాడికి వచ్చినట్లు కుమ్మరి రఘువీర్ విలేకరులకు వివరించాడు. వారి నుంచి తప్పించు కుని 100కు డయల్ చేసినట్లు పేర్కొన్నాడు. ప్రభుత్వ భూములను బైనంబర్ వేసి ఖిలావరంగల్ పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ అమ్ముకుంటున్నా డని ఇటీవల కరపత్రాల ద్వారా వెలుగులోకి తీసు కొచ్చినందుకే తనపై దాడులకు పాల్పడుతున్నారని రఘువీర్ ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు కేడల జనార్ధన్ నుండి ప్రాణ భయముందని పోలీసులు, కొండా దంపతులు రక్షించాలని విలేకరుల ఎదుట వేడుకున్నాడు. తనను తన కుటుంబ సభ్యులను కాపాడాలని కుమ్మరి రఘువీర్ వేడుకున్నాడు. ఈ సంఘటన వరంగల్ నగరంలో కలకలం రేపింది.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

**అప్పుడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ**

**హైదరాబాద్- నీలగిరివార్త :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ఎ÷–లాన్ చేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది.

## కెటిఆర్‌ను ఎంజాయ్ చేయనీయండి

*మొదటిపేజీ తరువాయి..*

చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు.

## నో అరెస్ట్!

*మొదటిపేజీ తరువాయి..*

పొందలేదని చెప్పారు. కేటీఆర్‌కు 409 అప్లయ్ చేస్తే.. గందరగోళం నెలకొనే అవకాశం ఉందని ఇకపై దేశంలో ఏ మంత్రి సైతం ఫైళ్లపై సంతకాలు చేయబోరన్నారు. అందుకు బాంబే హైకోర్టు నుంచి ఇప్పటి వరకు అన్ని కేసుల ఉదాహారణలను అందజేస్తామని చెప్పారు. అనుమతి తీసుకోలేదనే విషయానికి సెక్షన్ 405 వర్తించదని చెప్పారు. కేటీఆర్ మంత్రిగా నిర్ణయం తీసుకున్నారన్నారు. బ్యాంకింగ్ చానల్స్ ద్వారానే నిధులు ఆర్గనైజింగ్ సంస్థకు వెళ్లాయని ఏసీబీ అధికారులు చెబుతున్న రూ.8కోట్లు సైతం కేటీఆర్ ఖాతాలోకి వెళ్లవని ఆ డబ్బులన్నీ నిర్వాహకులకు వెళ్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కోర్టు బీఎన్ఎస్ వచ్చాక ఐపీసీ కింద ఎందుకు కేసు నమోదు చేశారని ఏసీబీని ప్రశ్నించింది.

## ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చా

*మొదటిపేజీ తరువాయి..*

చంద్రబాబు ప్రసంగించారు. 'గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు. ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా. ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది. డ్రోన్లను కూడా సహాయ కార్యక్రమాల్లో వినియోగిస్తున్నాం. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో నేనొక ప్రాణ స్నేహితుడి గా ఉండి వాళ్లను కాపాడుకుంటాను. నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నా ఆలోచన. నాకు హైకమాండ్ ఎవరూ లేరు. ఐదు కోట్లమంది ప్రజలే నాకు హైకమాండ్ ' అని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు.

## రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

*మొదటిపేజీ తరువాయి..*

తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణామాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయెుద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను కేబినెట్‌లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## నిర్మలమైన గ్రామాల్లో పులి కలకలం

*మొదటిపేజీ తరువాయి..*

ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్ల బీట్ పరిధిలోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాండూరు మండలం నీలాయిపల్లి సమీపంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయిగూడ గ్రామ శివారులోని ఉచ్చమల్ల వాగుతో పాటు సమీప పంటచేలల్లో మేకలకాపరులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## రేవంత్ ప్రతీకారానికి పరాకాష్ఠ!

- ఫార్ములా-ఈ కేసుపై బీఆర్ఎస్ నేత దాసోజు ధ్వజం
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు, చర్యలపై ఖండన
- పాలనాపరమైన ప్రతీకారానికి, విజ్ఞతకు మధ్య ఘర్షణ
- అధికార దుర్వినియోగానికి ఉదాహరణగా అభివర్ణన



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** నిరాధారమైన ఫార్ములా–ఈవీ కేసు రేవంత్ రెడ్డి పాలనాప రమైన ప్రతీకారానికి,కేటీఆర్ పరిపాలనా విజ్ఞతకు మధ్య జరిగిన ఘర్షణ అని బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ శ్రవణ్ దాసోజు తీవ్రంగా విమర్శించారు. కేటీఆర్ పై ఈ తప్పుడు కేసు. దురుద్దేశం మరియు చట్టవిరుద్ధం యొక్క తీరని చర్యగా పూర్తిగా బహిర్గతం చేయబడింది, సత్యం యొక్క లొంగనిశక్తి కింద కూలిపోవటం ఖాయమని శ్రవణ్ అన్నారు. ఇది అధికార దుర్వినియోగానికి ఉదాహరణ. బాధ్యతాయుతంగా పరిపాలించడం కంటే అపకీర్తిని కలిగించాలనే లోతైన ఉద్దేశాన్ని ప్రతి బింబిస్తుంది.ప్రజా వనరులను వృధా చేయడంపై దాసోజు ఆందోళన వ్యక్తం చేశారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును, విలువైన సమయాన్ని దురుద్దేశ పూరిత చర్యలకు వినియోగించే బదులు, సమర్ధవంతమైన ప్రజా విధానాలను రూపొందించడంతో పాటు సమర్ధవంతమైన ప్రజాస్వామిక పాలనను అందించడంపై ముఖ్యమంత్రి దృష్టి మళ్లించాలి. విషపూరిత ఉద్దేశం మరియు ప్రతీకార ఉద్దేశాలతో రాష్ట్రాన్ని ఆజ్యం పోసే ఈ విషపూరిత విధానం ప్రమాదకరమైన తిరోగమన మన్నారు. ఇది తెలంగాణ కష్టపడి సాధించిన చిల్లర రాజకీయాలకు అడ్డుకట్ట వేసే ప్రమాదం ఉంది మరియు తెలంగాణ ప్రజలకు నిజంగా ప్రయోజనం చేకూర్చేపాలన అందించ బడుతుంది. న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ దాసోజు న్యాయం గెలుస్తుంది మరియు వివేకం గెలుస్తుంది, ఎప్పటిలాగే మేము తీర్పు కోసం ఎదురు చూస్తున్నాం. రాజకీయ ప్రతీకార విధ్వంసక క్రీడ కంటే తెలంగాణ ప్రజలకు మంచి అర్హత ఉందని అన్నారు.

## భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

**ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా**

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్‌జోన్‌లో ఏర్పాటుచేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది. నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.


**అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్**



డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# రవీంద్ర ఆత్మ.. ఆత్మగౌరవంతో సిగ్గుపడ్డింది

- హాట్సాఫ్ ఎన్నారై అనంతపద్మనాభరావు
- రవీంద్ర కుటుంబానికి 10వేలు ఆర్థికసాయం
- ఖండాలు దాటిన వారి హృదయాలను కలిచివేసిన దృశ్యం
- రవీంద్ర కుటుంబంపై కనికరం చూపని దళిత సంఘాలు
- చాగలమర్రి రవీంద్ర ఆత్మ దళిత సంఘాల నేతలపై ఆగ్రహం
- నీలగిరివార్తకు స్పందన





**బ్యూరోఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావుగౌడ్), నీలగిరివార్త** చాగలమర్రి రవీంద్ర అకాల మృతి పై, అనాధలైన కుటుంబ స్థితిగతుల పై ఖండాలు దాటిన ఎన్నారైల హృదయాలను కదిలించినప్పటికీ,కోతవేటు దూరంలో ఉన్న రాజకీయ నాయకుల రాతి హృదయాలను కరిగించలేకపోవడం యావత్తు దళిత సంఘాల నాయకులకు సిగ్గుచేటు... వివరాల్లోకెళ్తే దశాబ్దాల కాలంగా స్వీడన్ దేశంలో ఉద్యోగరీత్యా స్థిరపడినటువంటి అనంత పద్మనాభరావు స్వగ్రామం తర్లుపాడు మండలం కావడంతో ప్రాంతీయ అభిమానంతో గడిచిన కాలంలో ఎన్నో పర్యాయాలు నిరుపేద ప్రజల కష్టసుఖాల్లో తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయ చేస్తూన్న ఎన్నారై అనంతపద్మనాభరావుకు ముందుగా నీలగిరి వార్త దినపత్రిక యాజమాన్యం నుండి హాట్సాఫ్ అందించడం గర్వకారణం. ఈ మధ్యకాలంలో దళిత ఉద్యమ నేత చాగలమర్రి రవీంద్ర అకాల మరణంతో రవీంద్ర కుటుంబం ఒక్కసారిగా నిస్సహాయ స్థితిలోకి జారుకుంది.దీంతో ఏం చేయాలో? ఏం జరుగుతుందో తెలియనటువంటి ఐదుగురు పసికందు అమ్మాయిలు దీనాస్థితిలో ఉండిపోయిన ఉదాంతంపై స్పందించిన పీపుల్స్ యాక్షన్ ఫోరమ్ ఇండియా వ్యవస్థాపకులు పులుగుజ్జు సురేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్ స్పందించి దాతల సహకారంతో రూ.23000/- లను సమకూర్చి రవీంద్ర భార్య చేతులకు అందించడం జరిగింది. ఈ సంఘటనను మొదటి నుంచి క్షుణ్ణంగా పరిశీలిస్తున్న నీలగిరి వార్త దినపత్రిక యాజమాన్యం వార్త రూపంలో ప్రచురణ చేయడం జరిగింది. ఈ యొక్క నీలగిరివార్త దినపత్రికలో వెలువడిన వార్త కథనంతో స్వీడన్ దేశంలో ఉన్నటువంటి ఎన్నారై అనంత పద్మనాభరావు స్పందించి మరణించిన రవీంద్ర కుటుంబానికి రూ.10,000/- ఆయన రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం గర్వకారణం.నేటి రాజకీయ నాయకులు కఠిన హృదయాలను రవీంద్ర మరణం వార్త తెలిసినప్పటికీ,కనీసం కన్నెత్తి చూడటానికి కూడా రాకపోవడం, అనాధయిన కుటుంబా నికి ఆర్థిక సహాయం అందించకపోవడం వెనుక రవీంద్ర దళితుడనేగా అంటూ ఆయన భార్య ఆర్తనాధాల వెనక కొట్టుమిట్టాడుతున్న వాస్తవిక రహస్యం.కేవలం ధనికులంతా ఎక్కువ శాతం.. ధనాన్ని తమ విలాసవంతమైన జీవితాలు అనుభవించడానికి ప్రతిరోజు ఎంతో ఖర్చు పెడుతుంటారు... అలాంటివారికి మంచి మనసు ఉన్నట్లయితే చాగలమర్రి రవీంద్ర మరణంతో అనాధ అయిన కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందించవలసిం దిగా చాగలమర్రి రవీంద్ర ఆత్మ వేడుకుంటుంది.

# నా భర్తను చంపేశారు!

- న్యాయం కోసం ఎస్పీ ఆఫీసు ఎదుట భార్య ఆందోళన
- బాధితురాలు కోట లోవకుమారికి అండగా పెద్దింశెట్టి
- పోలీసుల నిర్లక్ష్యం వల్లే భర్త మృతిచెందాడని ఆవేదన
- తక్షణమే న్యాయం చేయాలంటూ భార్య వేడుకోలు





**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) , నీలగిరివార్త :** నా భర్త కుటుంబ సభ్యులే..నా భర్తను చంపారంటూ, నా భర్త మృతి పై అనుమానం ఉందని మృతుడి భార్య సోమవారం నాడు కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంకు చేరుకొని మృతుని భార్య" కోట లోవకుమారి " సంబంధిత అధికారులకు రిటర్న్ గా ఫిర్యాదు చేయడం జరిగింది.వివరాల్లోకెళ్తే నా తండ్రి గ్రామమైన తుని నియోజకవర్గం తుని రూరల్ మండలం టి.వెంకటాపురం గ్రామం.నా తండ్రి పేరు పెంకే చిట్టిబాబు నాకు,కాకినాడ రూరల్ మండలం చీడిగ మునసబ్ వీధి డోర్ నెంబర్ 1-339 కాపురస్తులు కోట శంకరావు, కుమారుడు శ్రీనివాస్ రావు ఈనెల 15 వ తేదీన ఇరు ఎద్దల సమక్షంలో నాకు వివాహం జరిగింది.కట్నకానుకలు క్రింద 5 లక్షల రూపాయలు,ఆడపడుచు కట్నం క్రింద లక్ష రూపాయలు,రెండు కేజీల వెండి సామాన్లు, అరతులం బంగారు ఉంగరం,1తులం బంగారు గొలుసు,30 సెంట్ భూమి మరియు 50వేల రూపాయల సారి సామాన్లు ఇచ్చి,నా అత్తవారింటికి నా తల్లి తండ్రులు పంపించారు.వివాహం తర్వాత మేము చాల అన్యోన్యంగా జీవనం సాగించేవారం. వివాహ అనంతరం కొంతకాలం తర్వాత నా భర్త కోట శంకరావు సొంత కుమారుడు కాదని,దత్తత కుమారుడని మాకు తెలిసినది.నా భర్తను దత్తత తీసుకున్నాక,నా అత్తగారికి ఇద్దరు ఆడ పిల్లలు జన్మించారు.వాగ్యదేవి,శశిత ఇద్దరు అమ్మాయిలు పుట్టారని,పుట్టినప్పటినుండి నా భర్తను సరిగ్గా పట్టించుకునేవారు కాదని తెలిసింది.నా వివాహం అయిన ఆరు నెలల తర్వాత ఈ కట్నం చాలదని మాకు భూములు,ఆస్తులు,ఇళ్ళ స్థలాలు,ఇళ్ళు ఉన్నాయని,అక్కడ ఉన్న 30 సెంట్ల భూమి కూడా అమ్మేసి తీసుకురావాలని, అనేకసార్లు నా అత్త, మామ ఆడపడుచులు మరియు వారి భర్తలు నా మీదకి గొడవకి దిగేవారు.ఈ లోగ ఆషాఢమాసం రావడంతో, నా తల్లితండ్రులు మా గ్రామం టి. వెంకటాపురం తీసుకువెళ్లారు. తీసుకువెళ్ళినప్పటినుండి నా భర్తను నాతో మాట్లాడనివ్వకుండా నన్ను అక్కడకు తీసుకెళ్లకుండా చేసి నా తండ్రి ఇచ్చిన 30 సెంట్ల భూమి అమ్మి ఇస్తేనే మేం తీసుకెళతాం అని,నా మామగారైన కోట శంకరావు నా అత్తగారైన కాంతం,నా ఆడపడుచుగా వాసంశెట్టి వాగ్యదేవి, వాసంశెట్టి శ్రీనివాస్ నా చిన్న ఆడపడుచు పిల్లి శశిత,పిల్లి దుర్గరావు ఈ ఆరుగురు నా భర్తను దత్తత తీసుకున్నాడని,ఈ ఆస్తి అంతా కూడా నా భర్తకే ఇవ్వాలని,కక్ష పెట్టుకుని నన్ను,నా భర్తను కలవకుండా చేసి ఆషాఢమాసం తర్వాత నన్ను కాపురానికి తీసుకువెళ్లకుండా, 28-10-2024 తేదీన ప్లీడర్ నోటీసు ఇవ్వడం జరిగింది.దానికి మేము తుని రూరల్ పోలీస్ స్టేషన్ లో 11-11-2024 తేదీన,కాపురానికి తీసుకువెళ్లడంలేదని ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. తుని పోలీస్ వారు సమక్షంలో నా అత్తవారి పెద్దలు, నా పెద్దలు కలిపి 20-11-2024 తేదీన నన్ను కాపురానికి తీసుకువెళ్ళడానికి అదే రోజు 10 లక్ష రూపాయలు నా భర్త,అత్తమామలకు పెద్దల పోలీస్ ల సమక్షంలో కాగితాలు వ్రాయించుకోవడం జరిగింది.ఈ డబ్బు తీసుకున్న తర్వాత నా భర్తను పంపిస్తాం అని చెప్పి పంపలేదు.తర్వాత నా ఆడపడుచులు వారి భర్తలు నా అత్తమామలు నా భర్త మీద కక్షతో మీరు బయటికి వెళ్లి బతకండి అని వీరంతా చెప్పేవారు.ఆస్తి అంతా నా భర్తకు పోతుందనే భయంతో ఉండేవారు.నా పెద్ద ఆడపడుచు భర్త అయిన వాసంశెట్టి శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ పని నా భర్త అతను కలిపి చేసేవారు. ఏమి జరిగిందో కానీ 4-12-2024 తేదీన నా భర్త చనిపోయారని కాకినాడ జీ.జీ.హెచ్ కి రమ్మన్నారు. ఆ వెంటనే నా కుటుంబ సభ్యులు అంతా కూడా కాకినాడ జీ.జీ.హెచ్ కి రావడం జరిగింది.పోస్ట్ మార్టం రిపోర్టులో నా సంతకం పెట్టించుకుని,నా భర్తకు పోస్ట్ మార్టం చేసి మిగిలిన కార్యక్రమాలు జరిపించారు. 27-12-2024 తేదీన నా తల్లి,తండ్రులు నా పెద్దల సమక్షంలో నా అత్తవారింట్లో దింపడం జరిగింది.నా తల్లి తండ్రులు నా పెద్దల ఎదురుగా నా ఆడపడుచు ఇక్కడ కానీ నువ్వు ఉన్నావంటే చంపేస్తామని తిట్టడంతో నా తల్లి తండ్రులు నేను భయపడి మా ఇంటికి వెళ్లిపోవడం జరిగింది. నాకు వివాహం అయి సంవత్సరం తిరగకుండానే నా అత్తా మామలు ఆడపడుచులు మరియు ఆడపడుచుల భర్తలు,నా భర్తను కావాలనే చంపేశారు.అలాగే నన్ను కూడా చంపేస్తామని బెదిరిస్తున్నారు.అలాగే నన్ను,నా కుటుంబాన్ని కాకినాడ నుండి రౌడీలను పంపి చంపేస్తామని బెదిరిస్తున్నారు.ఈ ఆస్తికి వారసుడు అవ్వడంవల్ల, నా భర్తను కావాలనే చంపేశారు.నన్ను కూడా చంపేయడానికి సిద్దవుతున్నారు. ఈ వాస్తవిక ఉదాంతం పై సమగ్ర విచారణ జరిపించి,నా కుటుంబానికి,నా అత్తవారి కుటుంబం నుండి ప్రాణరక్షణ కల్పించాలంటూ కాకినాడ జిల్లా ఉన్నత స్థాయి పోలీస్ శాఖ అధికారులకు బాధితురాలు కోట లోవకుమారి వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది.

**కొసమెరుపు :**

ఈ నేపథ్యంలో భాగంగానే తెలుగు జనతా పార్టీ వ్యవస్థాపకులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు స్పందించి బాధితురాలకు అండగా నిలబడి,తక్షణమే పోలీసు ఉన్నత శాఖ అధికారులు నిందితుల పై కేసు నమోదు చేసిసమగ్ర విచారణ చేపట్టి,బాధితురాలి కుటుంబానికి ఆర్థికంగాను,మానసికంగాను సత్వరమే న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకోవాలంటూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

# న్యూ ఇయర్ వేడుకల్లో పోలీసుల కాంక్షలు తప్పనిసరిగా పాటించాలి. ఎస్సై మహేష్




పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 31.

పెద్ద ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని, మండల ప్రజలు పోలీసుల ఆంక్షలు పాటించాలని, పెద్ద దోర్నాల ఎస్సై. వి.మహేష్ మంగళవారం తెలిపారు.ఎస్ఐ. వి. మహేష్ మాట్లాడుతూ పెద్ద దోర్నాల మండలంలోని రెస్టారెంట్లు, వైన్ షాపులు, పోలీసులు విధించిన ఆంక్షలు మేరకే అనుసరించి నడవాలని, యువకులు ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసివేసి పెద్ద పెద్దగా సౌండ్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే, వారి పైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ.వీ. మహేష్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా మండల ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మండల ప్రజలంద రి కీ, నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్ ఐ. వి.మహేష్ తెలియజేశారు.

# కళ్యాణ మండపం పనులను పరిశీలించిన శ్రీశైలం దేవస్థానం ఈ.ఓ. ఎం. శ్రీనివాసరావు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 31.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, దోర్నాల్లోని శివసదనం ప్రాంగణంలో కోటి 80 లక్షల రూపాయలతో నూతనముగా, నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను మంగళవారం శ్రీశైల దేవస్థానం ఈ.ఒ ఎం. శ్రీనివాసరావుపరిశీలించారు. మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని శివసదనం ఆవరణలో శ్రీశైల దేవస్థానం కోటి 80 లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న కళ్యాణ మండపం నిర్మాణ పనులను శ్రీశైల దేవస్థానం ఈ.ఒ.ఎం. శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారులు పనుల ను, పరిశీలించి, పనుల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరము అధికారులకు పనులపై పలు సూచనలు, సూచించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ అల్లు ఆంజనేయ రెడ్డి, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, శ్రీశైల దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 31.



ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, 2025 వ నూతన సంవత్సరం సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు, ఐదు మండలాల, గ్రామాలలోని ప్రజలందరికీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.2025 లో ప్రతి ఇంటిలో సుఖసంతోషాలతో, ఆనందంతో, విరజిల్లాలని, ఆయన ఆకాంక్షించారు ఈ సంవత్సరము ప్రతి ఇంట్లో ఆనంద నింపాలని, ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబంలో అందరూ ఆరోగ్యవంతంగా, సుఖశాం తులతో, అష్ట ఐశ్వర్యాలతో, తులతూగాలని దైవానుగ్ర హము సంపూర్ణంగా లభించాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 31.

2025 నూతన సంవత్సర%శీ% సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ,మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేశారు.2025 లో ప్రతి ఇంట సుఖ సంతోషాలతో, విరజిల్లాలని, ఆయన ఆకాంక్షించారు.ఈ సంవత్సరం ప్రతి ఇంట్లోఆనందంనింపాలని, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబంలో ఆరోగ్యంగా,సుఖ శాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో, దైవానుగ్రహము సంపూర్ణంగా లభించాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డి కోరారు.

# పేదల సంక్షేమం సీఎం చంద్రబాబు ఆకాంక్ష

- ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లుబి
- 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైసీపీదేబి
- పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి







ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (31 డిసెంబర్)

పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని, కూటమి ప్రభుత్వం సామాజిక పెన్షన్లు ఇంటి వద్దకే పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్ట ణంలోని స్థానిక 12వ వార్డులో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. వార్డులో పర్యటించి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అలాగే ఆ వార్డులో ఉన్న పాఠశాల అభివృద్ధి కొరకు %వీజూ% సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తు విద్యార్థులు నూతన సంవత్సర శు భాకాంక్షలు ముందుగా తెలియాజేశారు. విద్యుత్ లైట్ స్తంబాలు రోడ్డుకు అడ్డు ఉన్నాయని ఆ వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ఇదే వార్డులో నిరుపేద కుటుంబంలో జరుగుతున్నా వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ లక్ష్యసాధన దిశగా ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అర్హులకు అందజేసి వారికి సమాజంలో గౌరవ ప్రదమైన జీవితాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ ధరలు పెంచి ప్రజల నడ్డివిరిచింది ఎవరో ప్రజలకు తెలుసు, విద్యుత్ చార్జీలు పెంచిన తర్వాత ప్రజలు కట్టిన కరెంట్ బిల్లు డబ్బులు కూడా కొట్టేసిన ఘనత వైసీపీకే దక్కిందాన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన తప్పిదాలను పెను బారాలను మోపితే దాన్ని తట్టుకుని సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని తెలిపారు. విద్యుత్ చార్జీలు వైసీపీ పెంచింది కాబట్టివైసీపీ నాయకులు మాజీ సీఎం జగన్ ఇంటి ముందు ధర్నాలు చేయాలన్నారు. 2014-19లో 22 మిలియన్ల లోటు ఉన్నప్పటికీ సీఎం చంద్ర బాబు నాణ్యమైన విద్యుత్‌ను అందించారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి గారు, ఎంఇఓ, నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, ఇన్ ఛార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంట్ల,కొర్రపోలు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్31.




ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం,నల్లగుంట్ల,కొర్రపోలు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో.పొలం పిలుస్తుంది కార్యక్రమం మం గళవారం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగు చేసిన మిరప,పొగాకు, మరియు మిరప కళా లను పరిశీలించి రైతులకు.సూచనలు. సలహాలుఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలైన ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం, ఈ పంట నమోదు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిం దన్నారు. వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద 2021-22,2022-23 వ్యవసాయ శాఖ ద్వారా కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌ను, తనిఖీ అధికారి కే. బాలాజీ నాయక్, సహాయ వ్యవ సాయ సంచాలకులు, దర్శి వారు పరికరాలను మరియు ట్రాక్టర్లను తనిఖీ చేసి, రిజిస్టర్స్,వెరీ ఫై, చేసి ఎంతమందికి ఇప్పటివరకు అద్దెలకుఇచ్చారు. ఎన్ని ఎకరాలు దున్నకాలు జరిగినాయి, లోను ఎన్ని విడతలు కట్టారు, వివరాలు అడిగి తెలుసుకునారు.రైతులకు తప్పనిసరిగా,రైతు గ్రూపు సభ్యులకు ఇవ్వాలని తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవ సాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్,వి.ఏ. ఏ. లు, ఏ.ఈ.ఓ. చైతన్య,దేవదానం, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాదాసి కురువలకు ఎస్సి సర్టిఫికెట్ రద్దు పరచాలి

మంత్రాలయం నీలిగిరి వార్త (31 డిసెంబర్)



మండలం చిలకలడోన గ్రామంలో వీఆర్వో ప్రభాకర్‌కి ఎస్సీ కుల గణనపై వినతి పత్రం అందజేసిన నాయకులు ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా జై భీమ్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ రత్నం, కెవిపిఎస్ జయరాజ్, లక్ష్మన్న ,డేవిడ్, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాదిగలు మాట్లాడుతూ ఈనెల 26న ప్రదర్శించిన కులగణన జాబితాలో బీసీ,దాసరి కుల గణన జాబితాలో పేరు నమోదు కావడం జరిగింది.ఈ జాబితాలో అనేక తప్పులు చోటుచేసుకున్నాయి కాబట్టి దాసరి, బీసీ కులస్తులను ఎస్సీ కులగణన జాబితాల నుండి తొలగించి అసలైన దళితులకు న్యాయం చేసి వారి ఎస్సీ రిజర్వేషన్లను అలాగే కొనసాగించాలని ఎస్సీ కులగణ పై సమయం పొడిగించాలని వారు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం,తిక్కయ్య,హనుమంతు, బాలు,ఏసెబు, రామన్న, మోజేసు, స్టీఫెన్, పౌలు,ప్రభాకర్, బుడ్డ తిమ్మన్న, రంగన్న, మహానంది, ప్యాపిలయ్య, అనేకు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

## మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 31.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఎం.ఈ.ఓ. బి.మస్తాన్ నాయక్ ఆధ్వర్యంలోమంగళవారం జరిగింది. పెద్దదోర్నాల మండలంలోని ఉన్నత మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టుతో ఉత్సవముగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూ విజ్ఞానము యొక్క ఆవశ్యకత విద్యార్థు లు సైన్స్ యొక్క గొప్పతనం గురించి వివరించారు. దోర్నాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి. నారాయణరెడ్డి మాట్లాడుతూ సైన్స్ ఆధారముగా ఎన్నో ప్రయోగాలు జరుగుతున్నాయని, వాటిని ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థం చేసుకునే విధంగా విద్యా బోధన చేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు చేసినటువంటి ప్రాజెక్టుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు ఎం. ఇ.ఒ . యు బి.మస్తాన్ నాయక్ సర్టిఫికెట్స్ అందజేశారు పెద్ద దోర్నాల మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు మరియు ఉ పాధ్యాయులు, సి ఆర్ ఎం టి లు తదితరులు పాల్గొన్నారు.

# కీసర సి ఐ నీ కలిసిన అహ్మద్ గూడ డబుల్ బెడ్రూమ్ ఫేజ్ 2 అసోసియేషన్

హైమద్ గూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్





అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ ఫేజ్ 2 అసోసియేషన్ కీసర పోలీసు స్టేషన్ సి ఐ వెంకటయ్యనీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సి. ఐ. వెంకటయ్య మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అలాగే మీ ప్రాంతాల్లో యువత పై దృష్టి పెట్టాలని వారు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కు బానిస కాకుండా అవగాహన కల్పించాలని సూచించారు. మా సిబ్బంది తో పెట్రోలింగ్ నిర్వహిస్తామని, సమస్యాత్మక ప్రాంతాల్లో గస్తీ పెంచి ప్రజలకు ధైర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మీరు కూడా త్వరతగినా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న అన్ని బ్లాక్ ల అధ్యక్షులు మరియు కార్యదర్శిలు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండా విజయ్‌కి అభినందనలు తెలిపిన పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గా నియామకం అయిన శుభసందర్భంగా కొండ విజయ్ పి ఏ సిచైర్మన్ ఆరెకపూడి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా కొండ విజయ్ ని శాలవతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి ప్రత్యేకంగా అభినదించిన పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధి తో పాటు, క్రీడాకారుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్న కొండ విజయ్ కి రానున్న రోజుల్లో మరిన్ని పదువులు పొందాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలిపారు. సిఎం కప్ లో భాగంగా గచ్చిబౌలి స్టేడియం నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ ని ఆహ్వానించారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన మామిడాల శ్రావణ్ కుమార్ వయసు 44 మానసిక పరిస్థితి బాగా లేక రోడ్లపై తిరుగుతూ ఎవరు అన్నం పెడితే తినుకుంటూ ఉండేవాడు. మృతుడు అయిన మామిడాల శ్రవణ్ కుమార్ సోమవారం రోజున రాత్రి 9:30 గంటల సమయంలో హవాల్దార్ పల్లె నుండి ముల్కనూరుకు రోడ్డుపై నడుచుకుంటూ వస్తుండగా గుర్తుతెలియని వాహనం మృతుడికి గుద్దగా రోడ్డుపై వెళ్తున్న వారు చూసి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి చికిత్స నిమిత్తం ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ మృతుడు చికిత్స పొందుతూ రాత్రి అందాజా 1:45 గంటలకు చనిపోయినాడు అని డ్యూటీ డాక్టర్ గారు తెలిపినారు.మృతుని భార్య అయినా మామిడాల రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది.

# జాల నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీ జైపాల్ రెడ్డి



దేవరకొండ నీలగిరి వార్త

చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాదు నుండి చింతపల్లికి విచ్చేసిన జాల నరసింహారెడ్డిని టి. ఈ .ఈ. 11%వా%4 యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జాల నరసింహారెడ్డి మరెన్నో పదవులు అధిరోహించాలని పేద ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ వి యాదయ్య ,సెక్షన్ లీడర్ బి కొండల్ ,ఎల్ఐ ఎం. మధుసూదనాచారి తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

# ఆహ్లాదానికి నెలవుగా పార్కుల సుందరీకరణ...జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో మాల్స్ హాల్స్‌కు ప్రత్యామ్నాయంగా ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే థీమ్ పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేసారు. జోన్ పరిధిలో జడ్‌సీ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని కావూరి హిల్స్ పార్కును అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన థీమ్‌లతో రూపొందించిన పార్కులు జోన్‌కే ప్రత్యేకంగా నిలుస్తున్నాయని, వాటి స్ఫూర్తితోనే కాలనీలలోని పార్కులను పూర్తి స్తాయిలో సుందరీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్, చిన్నారులకు ఆట పరికరాలు, పచ్చదనం, ప్రహరీ గోడలపై అందమైన , వ్యాయామానికి స్ఫూర్తినిచ్చే చిత్రాల పేయింటింగ్ చేపడుతున్నామన్నారు. కాలనీలలోని ప్రతి పార్కును సుందరంగా తీర్చిదిద్దటం ద్వారా ఉదయం సాయంత్రం వేళలో కాలనీ వాసులు ఆహ్లాదం కోసం సేద దీరేలా అందుబాటులోకి తీసుకువస్తామని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కావూరి హిల్స్ పార్కులో మరమ్మతు పనులను వేగం పెంచాలని, కాలనీలో ఎస్బీఐ బ్యాంకు సమీపంలో అదనంగా పార్కు అభివృద్ధి కోసం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న వాటికి తోడు అదనంగా ఏర్పాటుకు అవకాశం ఉన్న చోట తప్పకుండా వాటిని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కాలనీ సంఘాలు సైతం పార్కుల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని, పరిసరాలు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ మోహన్‌రెడ్డి, ఈఈ కేవీఎస్ఎన్ రాజు , నాగిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 31):




హయత్ నగర్ కోర్టు న్యాయవాదుల పరస్పర సహకార సంఘం అధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను న్యాయవాదుల పరస్పర సహకార సంఘం అధ్యక్షులు, పిల్లర్ శెట్టి శ్రీనాథ్, సంచాలకులు బాచిరెడ్డి సాయి రెడ్డి సూచనల మేరకు బుధవారం హయత్ నగర్ భార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదుల పరస్పర సహకార సంగం న్యాయవాదుల కొరకు ఎన్నో కార్యక్రమలు చేపడుతున్నదని అందులో భాగంగా న్యాయవాదుల కొరకు ఈ కాలసూచిని ఆవిష్కరించుకోవడం జరిగిందని, న్యాయవాదులందరు ఈ కాలాసూచి ని ఉపయోగించు కోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో హయత్ నగర్ కోర్టు అధ్యక్షులు, టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్, న్యాయవాదులు పరస్పర సహకార సంఘం గుమస్తా అనిత, హయత్ నగర్ సంయుక్త కార్యదర్శి బండి నరేష్, కోశాధికారి తొర్పునూరి ఈశ్వర్ గౌడ్, గ్రంధాలయ కార్యదర్శి మేకల సతీష్, కార్యనిర్వాహక సభ్యులు సోమపంగు రాజేష్, అవనగంటి నాగిరెడ్డి, సీనియర్ న్యాయవాది మోడెమ్ ప్రభాకర్ గౌడ్, గజ్జలు సైదిరెడ్డి, సత్యనారాయణ, కోర్టు సూపరింటెండెంట్స్ దార రాములు, వార్యా శారదా, నాజర్ లక్ష్మినరస్మిహారెడ్డి, హయత్ నగర్ కోర్టు జామధర్ ఇరుగు సుధాకర్ మరియు కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్కూల్‌కు ధీటుగా బాలెంల ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు



నీలగిరి వార్త, సూర్యాపేట:



సూర్యాపేట రూరల్ మండలం బాలెంల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ప్రెడ్ ఇండియా సంస్థ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుండి పాఠశాల అభివృద్ధి కోసం నిధులు వెచ్చించి, అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డిల తో కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు కంప్యూటర్ ల్యాబ్ మరియు లైబ్రరీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజిటల్ క్లాస్ రూంలో స్క్రీన్ పై ఫిజిక్స్ కు సంబంధించిన ప్రశ్నలు వ్రాసి విద్యార్థుల నుండి సమాధానం తెలుసుకున్నారు. విద్యార్థులు డిజిటల్ క్లాస్ రూంలు, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి వున్నారని అభినందనలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు అదనపు గంటలు భోదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తమ స్వగ్రామమైన బాలెంలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం స్ప్రెడ్ ఇండియా ద్వారా నిధులు కేటాయించి పేద విద్యార్థులు కార్పొరేట్ స్థాయి లో విద్యను అభ్యసించాలనే సదాశయంతో తన సోదరుడు, స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి టివి, డిజిటల్ క్లాస్ రూంలు, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, మినరల్ వాటర్ ప్లాంట్, స్టాఫ్ కు, విద్యార్థులకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల నిర్మాణం చేశామని చెప్పారు. స్ప్రెడ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థుల కోసం స్టడీ సెంటర్‌ను నెలకొల్పి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను కలెక్టర్ మరియు పటేల్ శ్రీధర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి లు సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఇవో అశోక్, ఎంఇవో శ్రీనివాస్, స్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# "జగన్నాధపురం గ్రామంలోపౌరహక్కులదినోత్సవం"

**"పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు"**

**"పౌరహక్కులను కాపాడడం ప్రతి ఒక్కరిబాధ్యత: ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్"**

**'పౌరహక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు: ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి"**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 31

మునగాల: మండలపరిధిలోని జగన్నాధపురం గ్రామంలో పౌరహక్కులదినోత్సవ కార్యక్రమాన్నినిర్వహించారు, పౌర హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరు బాధ్యతని వాటికి భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు, పౌర హక్కుల దినోత్స వాన్ని, తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కలిసి మండల పరిధిలోని,జగన్నాధపురం గ్రామంలో,మంగళవారం నిర్వహించారు, ఈసందర్భంగా తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మాట్లాడుతూ, రాజ్యాంగం పౌరులకు కొన్ని హక్కులను ప్రసాదించిందని వాటిని ప్రతిఒక్క పౌరుడు అనుభవించాలని హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైనచర్యలు ఉంటాయని వారుఈసందర్భంగా హెచ్చరించారు, ఈసందర్భంగా గ్రామంలో ప్రజలకు పౌరహక్కుల పై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు, పంచాయతీకార్యదర్శ అనిత, మాజీ సర్పంచ్ నల్లమాద మల్సూర్, వీరబోయిన వెంకన్న, ఏఎన్ఎం, ఆశావర్కర్ , అంగన్వాడి టీచర్ గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సొసైటీ వాటర్ పంప్ పనులు ప్రారంభమై విజయవంతంగా పూర్తి



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

గత రెండు సంవత్సరాల నుండి ఈ వాటర్ పంప్ పనిచేయకపోవడం, అందరిని పెద్దల్ని కాలనీవాసులు అడగడం నేటి వరకు పని జరగక పోవడం బాధాకరం. ఆ తర్వాత కాలనీవాసులు స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పెద్దలకు తెలియజేయడం వారు ఈ విషయాన్ని మైనంపల్లి హనుమంతన్న దృష్టికి తీసుకుపోవడం అటు తర్వాత హనుమంతన్న ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమాని 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకన్న మరియు సలీం ప్రత్యేకంగా దృష్టి పెట్టి పనులను పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద భాస్కర్, ఎల్లం, మల్లేష్, నరసింహ, చరణ్, శ్రీను మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాలనీ పెద్దలు హబీబ్,విజయ్, మొయిన్ ,జాంగిర్, నాగరాజు, గోపాల్, హనాన్, జావీద్, విజయ్ మరియు తదితరులు పాల్గొని అన్న యొక్క సేవ మరియు సహకారాన్ని పొగుడుతూ ధన్యవాదాలు చెప్పడం జరిగింది.

# స్వామివారికి పంచామృతాభిషేకం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా 16వ రోజు ఉదయం 5 గంటలకు, సుప్రభాత సేవ, ఆరాధన, ఉదయం మంజలి ఉత్సవం లో బాగంగా శ్రీగోధా ఆమ్మవరి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు తదుపరి సేవకలం, 16వ పాసుర పఠనం తాత్పర్య అర్థముతదుపరి భక్తులు స్వయముగా పాల్గొని ఈరోజు ఉదయం 9 గంటలకు క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, గంధ సి%శీ%ధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ, అలంకరణ, సహిత పూజా కార్యక్రమము, ధనుర్మాసం 3వ మంగళవారం సందర్భంగాలి నిర్వహించడం జరిగినది, అనంతరం ఆరగింపు మంగళా శాసనము. తీర్థ ప్రసాదా వినియోగం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి %ఎజూ% లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు. మరియు కర్నాటి శ్రీనివాసరావు ధర్మపత్ని పద్మావతి దంపతులు, జూలకంటి ఉపేందర్ రావ్. సురభి సైదులు. ముడుంబై లక్ష్మి. మంగమ్మ. నాగమణి. సక్కుబాయమ్మ. సంధ్య రాణి. మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

**ప్రతిరోజూ గ్రౌండ్ నందు ప్రాక్టీసు చేస్తే క్రీడలలో నైపుణ్యం సాధిస్తారు**

**ఇమాంపేట మోడల్ స్కూల్ గ్రౌండ్ ను ప్రారంభించిన స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి**




నీలగిరి వార్త, సూర్యాపేట:-

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఇమాంపేట మోడల్ స్కూల్ నందు పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం ఆటస్థలాన్ని ఆయన స్వంత ఖర్చులతో బాగు చేయించారు. ఆట స్థలంలో వున్న బండరాళ్లను తొలగించి విద్యార్థులకు గ్రౌండ్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం మోడల్ స్కూల్ గ్రౌండ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రెండు క్రీడలను ఎంపిక చేసుకుని ప్రతిరోజూ ప్రాక్టీసు చేయాలని,వారు జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించాలని అన్నారు. పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో మాట్లాడి తనవంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాల అభివృద్ధి కి ఎల్లప్పుడూ తనవంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తమకు నచ్చిన రంగంలో స్థిరపడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సువెన్ ఫార్మా కంపనీ సహకారంతో విద్యార్థులకు క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో సువెన్ ఫార్మా ప్రతినిధులు సైదులు, జీవన్, ప్రిన్సిపాల్ రమేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచం అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శిగా ఏలే యాదయ్య నియామకం




AKHILA BHARATA PADMASHALI SANGHAM
अखिल भारत पद्मशाली संघम
అఖిల భారత పద్మశాలి సంఘం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ ఏలే యాదయ్య అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శిగా నియామకం చేసినట్లు జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందించి మాట్లాడుతూ అఖిలభారత పద్మశాలి కార్యదర్శిగా నియామకమైన ఏలే యాదయ్య ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమంలో పాటు ధార్మిక అన్నసత్రాలకు సేవలు అందిస్తున్నారని పద్మశాలి సంఘం బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా ఏలే యాదయ్య మాట్లాడుతూ అఖిల భారత పద్మశాలి సంఘం కార్యదర్శిగా నియామకం చేసిన కందగంట్ల స్వామికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అఖిలభారత పద్మశాలి సంఘం బలోపేతానికి జాతీయ స్థాయిలో పద్మశాలీల ఐక్యత కోసం కృషి చేస్తానని తెలంగాణ వ్యాప్తంగా పద్మశాలి సంఘం గ్రామాల నుండి మొదలుకొని పట్టణాల వరకు సంఘటితం కోసం ఐక్యత కోసం పని చేస్తానని భవిష్యత్తులో పద్మశాలి లో రాజకీయంగా బలోపేతం కావడం కోసం సమిష్టి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను దేవరకొండ పట్టణానికి చెందిన అఖిలభారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, ముసిని అంజన్ ,గుర్రం శేఖర్ , ముసిని అంజిబాబు, ముసిని సత్తయ్య, ముసిని సత్యం,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# బ్రైట్ ఎంటర్ప్రైజెస్ క్యాలెండర్ ఆవిష్కరణ



రంగారెడ్డి (నీలగిరి వార్త):

నూతన సంవత్సరం 2025ను పురస్కరించుకొని బ్రైట్ ఎంటర్ప్రైజెస్ యాజమాన్యం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏర్పుల బిక్షపతి విచ్చేసి, తన చేతిలో మీదుగా నూతన క్యాలెండర్ 2025 ఆవిష్కరణ చేశారు. బ్రైట్ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ ఏర్పుల బాల నర్సింహా, బ్రైట్ సిఎస్సి, ఎల్ఐసి ఏజెంట్ ఏర్పుల జ్యోతి కలిసి బిక్షపతి ని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీఆర్డీ నాయకులు ఏర్పుల జంగయ్య మాట్లాడుతూ బ్రైట్ ఎంటర్ప్రైజెస్ సామాన్యులకు, మధ్యతరగతి వారికి లోన్లు ఇప్పిస్తూ వారి అవసరాలు తీర్చడంలో ముందుందని అన్నారు. వీరి సేవలు మరువలేని అని హితవు పలికారు. సిఎస్సి సేవలను , ఎల్ఐసి ప్రాముఖ్యతను తెలుపుతూ, వినియోగదారులకు తన వాక్చాతుర్యంతో ఎల్ఐసి ఏజెంట్ జ్యోతి సీయస్సి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల పెద్దదానయ్య, చిన్న దానయ్య, ఏర్పుల జంగయ్య, ఏర్పుల మల్లయ్య, రాచ పాక మైసయ్య, బాటని బాలరాజు, రాగని పెంటయ్య, ఏర్పుల ఆంజనేయులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా లక్ష్మీ రాజా గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ధర్మగోని లక్ష్మీ రాజగౌడ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా మిన్కూరి బ్రహ్మానంద రెడ్డి, సభ్యులుగా అవుసుల బ్రహ్మం, లోకోటి సుదర్శన్ రావు, కల్లూరి భూమయ్య, గోగు జ్యోతి, ఎర్ర నారా గౌడ్, నాగారపు రాజలింగం, మహమ్మద్ మక్బూల్, నునావత్ గణేష్, కొత్త అరవింద్, జిల్లెల్ల భూపతి, వలిపిశెట్టి లక్ష్మీరాజం, దోమకొండ శ్రీనివాస్ తో పాటు..మాచారెడ్డి పిఎసిఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, మున్సిపల్ చైర్ చైర్మన్ లను సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చైర్మన్, వైస్ చైర్మన్ లకు నియామక పత్రాలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అందజేశారు. కాగా త్వరలోనే నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# న్యాయవాది అక్రమ అరెస్టుకు నిరసనగా విధుల బహిష్కరణ

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిరిసిల్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న బిట్ల విష్ణు అనే న్యాయవాదిని అక్రమ అరెస్టు చేయడానికి నిరసిస్తూ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కురిసే సదానందం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య న్యాయవాదులను అక్రమంగా అరెస్ట్ చేయడం ఇబ్బందుల గురిచేయడం పరిపాటిగా మారిపోయిందని అక్రమ అరెస్టు చేసిన న్యాయవాదిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కార్యదర్శి రజినీకాంత్ నాగుల సత్యనారాయణ తిరుమల్ గౌడ్ పురుషోత్తం విద్యాసాగర్ రావు గోపి కృష్ణా కిషోర్ రావు పొత్తూరి అనిల్ కుమార్ మనోహర్ పెంట రాజు జనార్ధన్ బొజ్జ మహేందర్ గంగరాజు అభిలాష్ నవీన్ మహేష్ అజేయ్ నాగేందర్ మహిళా న్యాయావాదులు సంగీత సుజాత అన్నపూర్ణ పద్మ పావని తదతరులున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





దేవరకొండ నీలగిరి వార్త

ఆపద సమయంలో ఎమర్జెన్సీ రక్తం అందక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావద్దని అందుకే వీరి వీరిగా నియోజకవర్గ వ్యాప్తంగా రక్తదానం శిబిరాలు నిర్వహించి ప్రాణదాతలు అవుతున్నారని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పోలేపల్లి ఎక్స్ రోడ్లో రక్తదాన శిబిరాన్ని చైర్మన్ తో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా 50 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆయన తెలిపారు. యువత 18 సంవత్సరాలు నుండి 50 కేజీల బరువున్న ప్రతి ఒక్కరు రక్తం అందించవచ్చని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డిని చాలువతో ఘనంగా సన్మానించి పూల మొక్క అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, ఎం జె ఎఫ్ డిసి గాజుల రాజేష్ ,జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, క్యాంప్ చైర్మన్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్, దేవరకొండ కిరాణా మర్చంట్ జనరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నీల బుచ్చయ్య, వనం శ్రీనివాస్, కుంచకూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### విద్యార్థులకి, తల్లిదండ్రులకి,ఉపాధ్యాయులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

పేదలకు నాణ్యమైన విద్యను అందించటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ దగ్గర్లో గల మిట్స్ కాలేజీ లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 10 ఏళ్ల పాలనలో సంక్షేమ విద్యార్థుల మెస్ చార్జీలకు ఒక్క రూపాయి పెంచలేదు కానీ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం రాగానే 40 శాతం మెస్ చార్జీలు, 200 కాస్మోటిక్ చార్జీలు పెంచామని, దీనివల్ల 600 కోట్లు ప్రభుత్వం పై భారం పడిన 4 లక్షల మంది పేద విద్యార్థులకి లబ్ది చేకూరుతుందని తెలిపారు.బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో వసతులు కల్పిస్తున్నామని అన్నారు.తదుపరి మంత్రి, కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసుకుంటూ పలువురు విద్యార్థులతో, తల్లిదండ్రులతో ముఖాముఖీ నిర్వహించారు.మాధవరాయిని గూడెం కి చెందిన 10 వ తరగతి విద్యార్థి భరత్ చంద్ర తండ్రి వీరస్వామి ని పాఠశాలలో చదువు ఎలా చెప్తున్నారని , భోజనం ఎలా పెడుతున్నారని, కుటుంబ సంక్షేమ విషయాలు అడిగి తెలుసుకున్నారు.కోదాడకి చెందిన 10 వ తరగతి విద్యార్థి దిలీప్‌ని బాగా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం అవుతున్నాయా లేదా అని, యూనిఫారం లు ఇచ్చారా అనిఅలాగే ఏమేమి ఆటలు ఆడుతావని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు మంత్రి తో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక విద్యా పై అధిక ప్రాధాన్యత ఇస్తునందుకు, మెస్ అలాగే కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు ధన్యవాదములు తెలిపారు.

కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల పిల్లలే తన పిల్లలు అని మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పటానికే ఇక్కడికి వచ్చానని మంత్రి తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులందరిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి భోదించాలని అలాగే విద్యార్థులు ఈ అవకాశం ను ఉపయోగించుకొని మంచిగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోని తల్లి దండ్రుల కోరికలను నెరవేర్చాలని అన్నారు.ఈ పాఠశాల బెంచీలు, కుర్చీలు, బెడ్స్ కొరకు 10 లక్షలు, విద్యార్థులు నీట్, ఐ ఐ టి పరీక్షలకి సిద్ధం కావటానికి పుస్తకాల కొరకు 5 లక్షలు అలాగే కోదాడ - హుజూర్ నగర్ రోడ్డు నుండి పాఠశాల వరకు రోడ్డు కొరకు 5 లక్షలు అలాగే విద్యార్థులు ఆడు కొనుటకు ఆట వస్తువుల్లీ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధన త్రయోదశి సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం

### శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో...



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ధన త్రయోదశి సందర్భంగా మంగళవారం రోజున శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం ఆరోగ్య పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాన్ని గడిచిన నాలుగు సంత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని, నేటి అన్నప్రసాదానికి దాతలుగా పార్శి మంజుల శ్రీనివాస్, వారి కుమారులు ప్రగత్,పృథ్వి లు ముందుకు రావడం జరిగిందని వారికి ఆలయ సేవకులు సన్మానం చేసి తీర్థ ప్రసాదాలను అందజేసి అభినందించడం జరిగింది. అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించాలనుకునే దాతలు ఏర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం విజయ్ కుమార్, సిద్ధం శెట్టి శ్రీనివాస్, దిగంబర్, సంతోష్,వినోద్,స్వరూప చంద్రకళ ఆలయ న్యాయ సలహాదారులు డాక్టర్ బాలు పాల్గొనడం జరిగింది.

# సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించి వీరి సమస్యలను పరిష్కరించాలి.

### భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో వారి నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు గత కొన్ని రోజులుగా వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నారు. వీరి వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా స్తంభించిందని అన్నారు.గత ప్రభుత్వం కూడా వారి సమస్యలు పరిష్కరించకుండా వారిని మభ్యపెడుతూ వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రచార కార్యక్రమాలలో సమగ్ర శిక్ష ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తామని ఉద్యోగ భరోసా కల్పిస్తామని ప్రకటించడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి తాను స్వయంగా వారితో మాట్లాడి మీ సమస్యలను మా ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో మిమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగస్తుల గుర్తించి ప్రభుత్వం నుంచి అచ్చే బెనిఫిట్ అని అందిస్తామని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం గడిచింది కానీ వారి సమస్యలు ప్రభుత్వం పట్టించుకోకుండా వారితో సంప్రదింపులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల సమ్మెల ఉండడం వల్ల కేజీబీవి లో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. విద్యాశాఖ కార్యాలయాలు ఆపరేటర్స్ లేకపోవడం వల్ల మూసివేస్తున్నారు. విద్యార్థులు జీవితాలతో చెలగాటమడితే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలను పరిష్కరించి వారిని న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. లేనిపక్షంలో విద్యాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రావణ్ ,అజయ్, అభిలాష్ తదితరు పాల్గొన్నారు.



# నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలో ముందుకు సాగాలి

### ప్రముఖవ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ దంపతులు"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 31



మునగాల: 2025 నూతన సంవత్సరంలో మండల ప్రజలు సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగి సుఖసంతోషాలతో ఉండాలని ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసిసభ్యులు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ దంపతులు ఆకాంక్షిం చారు. మంగళవారం ఒక ప్రటలనలో మునగాల మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఒకరికొకరు మంచిని పంచుతూ ఐక్యతను చాటుకోవాలన్నారు. 2024 సంవత్సరంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి బాటలో ప్రయాణించాలని అన్నారు 2025 ప్రజాభివృద్ధికి ప్రజాపాలనే దేంగాఅడుగులు వేస్తుందని, ప్రతి పేదవాడి ఇంటికల నెరవేరేలా ప్రభుత్వం దిశ నిర్దిశతో ఉందని వారుతెలిపారు. 2025 సంవత్సరంలో అందరి జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

# నూతనసంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

### "బి.ఆర్.ఎస్.పార్టీ జిల్లానాయకులు మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ పద్మావతి దంపతులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 31



మునగాల: 2025 నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగి సుఖసంతోషాలతో ఉండాలని బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ పద్మావతి దంపతులు ఆకాం క్షించారు. మంగళవారం ఒక ప్రటలనలో మునగాల మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు నూతనసంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఒకరికొకరు మంచిని పంచుతూ ఐక్యతను చాటుకోవాలన్నారు. 2024 సంవత్సరంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలే మిగిల్చిందన్నారు. 2025 లోనైనా కనువిప్పు కలిగి ప్రజాభివృద్ధికి అడుగులు వేయాలని తెలిపారు. 2025 సంవత్సరంలో అందరి జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

# కామారెడ్డి డీఎస్పీ బదిలీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్ రావు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ ఉత్తర్వులు వచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 20న కామారెడ్డి డిఎస్పీగా నాగేశ్వర్ రావు బాధ్యతలు చేపట్టారు. 10 నెలల పాటు ఆయన కామారెడ్డిలో విధులు నిర్వర్తించారు. కాగా నాగేశ్వర్ రావు జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి పోస్టింగ్ ఎక్కడ ఇస్తారనేది ఇంకా తెలియరాలేదు. అయితే అడిషనల్ ఎస్పీగా కొత్తగా వచ్చిన చైతన్య రెడ్డి కామారెడ్డి డిఎస్పీగా వ్యవహరించనున్నట్టు సమాచారం.

# భిక్కనూరు ఇంచార్జ్ ఎస్ఐగా ఆంజనేయులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

భిక్కనూరు ఇంచార్జ్ ఎస్ఐగా ఆంజనేయులుకు బుధవారం బాధ్యతలు అప్పగించారు. దోమకొండ ఎస్ఐ గా పని చేస్తున్న ఆయనను భిక్కనూరు ఇంచార్జ్ ఎస్ఐగా బాధ్యతలు అప్పగిస్తూ.. పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్ఐ సాయికుమార్ వారం రోజుల క్రితం సూసైడ్ చేసుకోవడంతో..ఆయన స్థానంలో ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. రెండు మూడు రోజుల్లోనే ఆయనకే రెగ్యులర్ ఎస్ఐగా పోస్టింగ్ ఇస్తారని తెలుస్తోంది. ఆయన స్థానంలో దోమకొండ కొత్త ఎస్ఐగా సుధాకర్ బాధ్యతలు చేపట్టనున్నారని కూడా సమాచారం.

# కామారెడ్డి రోజ్ ఫుడ్ ఛాంపియన్స్ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ సంబరాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని రోజ్ ఫుడ్ ఛాంపియన్స్ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ సంబరాలు మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వంటకాలతో పానీయాలతో స్టాల్స్ నిర్వహించి అమ్మకాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులు చేసుకొచ్చిన వంటకాలను రుచి చూసి చాలా బాగా ఉన్నాయని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుహాసిని మేడం మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఇలాంటి ప్రోగ్రాములు చేయడం వలన ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. అలాగే ఈ ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రాంలో వచ్చిన డబ్బులు అనాథ పిల్లలకు ఇస్తామని తెలిపారు అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.



# జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు: ఎస్పీ అఖిల్ మహాజన్

## జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



సిరిసిల్ల పట్టణం మరియు వేములవాడ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాల్గొని విధులలలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అనంతరం జిల్లా ప్రజలకుపోలీస్ సిబ్బందికి మీడియా ప్రతినిధులకు జిల్లా పోలీస్ శాఖ తరువున నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు మరింత చేరువగా పని చేస్తామని అన్నారు ఉండాలని కోరుకుంటు పోలీస్ శాఖ ఎప్పుడూ మీ సేవలో ఉంటుందని పేర్కొన్నారు జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా జిల్లాలో విస్తృత వాహన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పోలీస్ పెట్రోలింగ్ పార్టీలతో నిరంతరం నిఘా బందోబస్తు చర్యలు తీసుకోవడం ఎక్కడైనా న్యూసెన్స్ జరిగితే డయల్ 100 కాల్ చేయాలని తెలియజేయాలని సూచించారు పోలీసు వారి నియమ నిబంధనలను పాటిస్తూ ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఎస్.ఐ సుధాకర్ సిబ్బంది ఉన్నారు వేములవాడలో ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు కై 2025లో ఉధృతంగా ప్రజా పోరాటాలు..

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 31

ఖానాపురం హవేలి31,2024లి: రాష్ట్ర ప్రభుత్వం జలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలు అమలు చేయకపోతే 2025 సంవత్సరం అంతా ప్రజలను సమీకరించి ఉధృతంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం వడ్డేపల్లి నరేంద్ర అధ్యక్షతన జరిగిన ఖానాపురం హవేలీ మండల కమిటీ సమావేశంలో శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగతావన్నీ పాక్షికంగా అమలు జరిపి మేం మొదటి సంవత్సరంలోనే అన్ని హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పడం కోసం సభలు జరపడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. ప్రధానంగా ఖమ్మం నగరంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని నగర పాలన నత్తనడకన సాగుతోందని శ్రీకాంత్ ఆరోపించారు. ఖమ్మం నగరంలో వేలాదిమంది ఇళ్ల స్థలాలు లేక సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప పథకాల అమలు కావడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులను గుర్తించి వారికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం సరైన కాదని ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కబ్జాదారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ ఖానాపురం హవేలీ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య కార్మికులు సరిపోయినంతమంది లేకపోవడం వల్ల పారిశుద్ధ్యం పడకే సిందని వెంటనే అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి ఎప్పటికప్పుడు డ్రైనేజీలు, రోడ్లు శుభ్రపరిచి ప్రజలను అనారోగ్య సమస్యల నుండి కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, నాకు డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి మరియు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఎఫెక్ట్... కామారెడ్డి డి.ఎస్.పి బదిలీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి డిఎస్పీ నాగేశ్వర్ రావు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ ఉత్తర్వులు వచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 20 న కామారెడ్డి డిఎస్పీగా నాగేశ్వర్ రావు బాధ్యతలు చేపట్టారు. 10 నెలల పాటు ఆయన ఇక్కడ విధులు నిర్వర్తించారు. అయితే విధి నిర్వహణలో డిఎస్పీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారన్న ఆరోపణలున్నాయి. ఇటీవల బిక్కనూర్ మండలంలో ఫోక్సో కేసులో విచారణ అధికారిగా కామారెడ్డి డిఎస్పీని కాకుండా ఎల్లారెడ్డి డిఎస్పీకి అప్పగించారని ప్రచారం సాగింది. వీటితో పాటు డిఎస్పీ మాట తీరు కూడా సరిగా ఉండదని తెలుస్తోంది. ఇటీవల ఓ జర్నలిస్టు పట్ల దురుసుగా మాట్లాడిన విషయంపై తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్, ఎన్.యు.జె. (ఐ) జిల్లా నాయకులు అధ్యక్షుడు బొక్కల వేణు జిల్లా అడిషనల్ ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం కూడా డిఎస్పీ బదిలీకి కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం డిఎస్పీని జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి పోస్టింగ్ ఎక్కడ ఇస్తారనేది ఇంకా తెలియరాలేదు. అయితే అడిషనల్ ఎస్పీగా కొత్తగా వచ్చిన చైతన్య రెడ్డి కామారెడ్డి డిఎస్పీగా వ్యవహరించనున్నట్టు సమాచారం.

# ముక్కోటి ఏకాదశి పర్వదినానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చేయాలి





భద్రాచలం టౌన్ రిపోర్టర్ నీలగిరి వార్త:

మంగళవారం నాడు భద్రాచలంలోని కాపా రామలక్ష్మి మరియు కరకట్ట పక్కన ఉన్న తాత్కాలికంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు బస చేసే ప్రదేశాలలో మంచినీటి సమస్య రాకుండా టాయిలెట్లు నిర్మించాలని అలాగే స్నానాలు గదులు కూడా అందుబాటులో ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కొరత లేకుండా చూడాలని అన్నారు. అనంతరం గోదావరి కరకట్ట ప్రదేశాలలో వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి జనాలు ఎక్కువ వచ్చే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన కల్చర్కు సంబంధించిన వస్తువులు ఆహార పదార్థాలు అమ్ముకునే విధంగా చూడాలని అన్నారు. అనంతరం ఉత్తర ద్వారా దర్శనం ప్రదేశాలను పరిశీలించి భక్తులు రాత్రిపూట బసజేసే ప్రదేశాలు మరియు అధ్యయనోత్సవాలు ప్రారంభం దగ్గర నుంచి నిర్వహించే కల్చరల్ ప్రోగ్రామ్స్ గురించి దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్న అనంతరం షెడ్యూలు కులాలకు సంబంధించిన అనాధ శరణాలయాన్ని పరిశీలించి అనాధ శరణాలయం ముందు ఖాళీగా ఉన్న స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డి ఈ హరీష్ కు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఈ రవీంద్రరావు, డి ఈ వెంకటేశ్వర్లు, జేడీఎం హరికృష్ణ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, టి ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల ప్రెస్ మీట్ కామెంట్స్

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 30:

నగర వాసులకు పర్యాటక ఆహ్లాదం కోసం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి.ఐదు వందల ఎకరాల్లో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ఏకో పార్క్ లా అభివృద్ధి చేస్తాం.చారిత్రక వారసత్వంకు ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లా పై రోప్ వే ఏర్పాటు . లకారం ట్యాంక్ బండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన.మున్నేరు వరద గండం లేకుండా 700 కోట్లతో మున్నేరు ఇరు వైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం .220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం.ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్య విద్యా రంగంలో మోడల్గా నిర్మాణం చేస్తాం..రఘునాథపాలెం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ సాగర్ కెనాల్ పై లిఫ్ట్ ఏర్పాటుసంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన.ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నా పదవి కాలంలోనే చేయాలనేది నా కోరికప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి
నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం . ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్ గా మారుతుంది.ఖమ్మం నగరం చుట్టూ నేషనల్ హైవే లతో రింగ్ రోడ్ నిర్మాణంకు వెసులుబాటు.హైదరాబాద్ ఓ.అర్.ఆర్ మాదిరి ఖమ్మంకు రింగ్ రోడ్ నిర్మాణం
ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంనా చిరకాల కోరిక గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం



చేయడం.వచ్చే ఆగస్ట్ 15 నాటికి యాతాల కుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి.. అశ్వారావు పేట కు సాగునీరుజూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి నీళ్ళు సీతమ్మ సాగర్ పూర్తయితే పోలవరం టూ సీతమ్మ సాగర్ అక్కడ నుంచి సమ్మక్క సాగర్ అక్కడ నుంచి మేడిగడ్డ అన్నారం సుందిళ్ళ బ్యారేజ్ వరకు నౌకాయానం ప్రతిపాదనదక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాద్రి కి రైల్వే లైన్ ఏర్పాటు తో భక్తులకు పర్యాటకులకు ఎంతో సౌకర్యంకొత్తగూడెం లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం గట్టి ప్రయత్నం కొత్తగూడెం లో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు పై నిపుణులు నివేదిక తయారు చేస్తున్నారు.భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో ప్రజాదీవెనల తో నాకు సేవ చేసే భాగ్యం దక్కింది.తెలంగాణ రైతాంగానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

# ఘనంగా ముక్కోటి ఉత్సవాలు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 20 వరకు శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా మొదటి రోజు సందర్భంగా మత్స్యావతారం శ్రీ సీతారామచంద్ర స్వామిస్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు.

# బ్రెయిన్ లిపి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త .

నూతన సంవత్సరం సందర్భంగా లూయిస్ ఆదర్శ అందుల పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సర క్యాలెండర్ ను స్వయంగా తమ "బ్రెయిలీ లిపి"లో రాసి రూపొందించిన క్యాలెండర్ ను మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని కొండా దంపతుల నివాసంలో గౌరవనీయులు మాజీ ఎమ్మెల్సీ "కొండా మురళి " ఆవిష్కరించారు. బ్రెయిలీ లిపిలో క్యాలెండర్ ను స్వయంగా రాసిన విద్యార్థులను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారు అభినందించారు.

# హనుమకొండ బస్టాండ్, కాజీపేట్ రైల్వే స్టేషన్ లో తనిఖీలు చేపట్టిన యాంటీ డ్రగ్స్ టీం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమిషనరేట్ పోలీసులు మరింత అప్రమత్తమైనారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ టీం పోలీసులు, డాగ్ స్క్వాడ్,స్థానిక పోలీస్ అధికారుల కల్సి హనుమకొండ బస్టాండ్ తో పాటు, కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీ లు చేపట్టారు. ఈ తనిఖీల్లో పోలీసులు అనుమానిత ప్రయాణికుల బ్యాగులను పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆర్. ఐ శివకేశవులు,కాజీపేట, హనుమకొండ ఇన్స్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, సతీష్ తో పాటు యాంటీ డ్రగ్స్ బృందం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 31




రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థికి కాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత హెడ్మాస్టర్ రాములును 50 మంది మతోన్మాద ముసుగులో కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన దుండగుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు, అంబెడ్కర్ ప్రజా సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ప్రధానోపాధ్యాయుడుపై దాడిని ఖండిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో అక్కడికి ఇక్కడికి తిరగటం వల్ల 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని కూర్చున్నాడు అతనికి చూడక కాలు తాకడంతో కుటుంబ సభ్యులు మిగతా అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారికి విద్యార్థి సమాచారం అందించడంతో డిసెంబర్ 23న పాఠశాలపైకి ఒకేసారి అయ్యప్ప మాలలు వేసుకున్న వారు మరి కొంత మంది సివిల్ డ్రెస్ లో ఉన్నటువంటి మొత్తం 50 మంది జైశ్రీరామ్, జైఅయ్యప్ప అనుకుంటూ ప్రదానోపాధ్యాయుడుపై దౌర్జన్యానికి పాల్పడ్డారని, పాఠశాల ఉపాధ్యాయులు ఎంత మేరకు నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధాన ఉపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్లు మొక్కించారు ఇది మతోన్మాదులు మనువాదులు చేసిన దుశ్చర్య అని వారు విమర్శించారు. ఆచార్యదేవోభవ అని కొలిచే వారికి ఉన్మాదం తలకెక్కిందన్నారు. తండ్రి, కొడుకు కాళ్లు మొక్కడం ఎక్కడైనా చూసామా అని వారు ప్రశ్నించారు? కాళ్లు మొక్కించే టైంలో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్ఎం ను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం హేయనీయమన్నారు. విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు తక్షణమే జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, పౌర సమాజం ఖండించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, సి హెచ్ వీరభద్రం, జె. కిరణ్, గుమ్మడి భిక్షం, గొర్రిముచ్చు శాంతయ్య, మండల జగదీశ్, వ్య కా స నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వరరావు, పడిగేల నాగేశ్వరరావు, కెజికేఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ ఏ ఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన సిపి



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించిన నేడు పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులు ఎస్.ఐలు ఉమాకాంత్, ఐలయ్య , ఏ.ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్,పద్మారావు కానిస్టేబుల్ లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కొసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని. పదవీవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,సురేష్‌కుమార్, ఏసిపి అనంతయ్య ఆర్.ఐలు సతీష్, స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, శ్రీధర్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమర్థవంతంగా సానిటేషన్ నిర్వహణ జరగాలి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే.**

**6 వ వార్డు లో మోడల్ శానిటేషన్ నిర్వహణ.**

**100% చెత్త సేకరణ జరగాలని ఆదేశం.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సమర్థవంతంగా సానిటేషన్ నిర్వహణ జరగాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో సానిటేషన్ విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని 6వ డివిజన్ ను మోడల్ సానిటేషన్ డివిజన్ గా ఎంపిక చేయడం జరిగిందని ఈ డివిజన్ లో సమగ్ర సానిటేషన్ నిర్వహణ చేపట్టడానికి డివిజన్ లో ప్రతి ఇంటి నుంచి 100% చెత్త సేకరణ జరగాలని తడి పొడి చెత్తను వేరు గా అందించడానికి వీలుగా డివిజన్ లోని కుటుంబాలకు బల్దియా తరపున రెండు చెత్త డబ్బాలు అందించాలని స్వచ్ఛ ఆటో లకు రోడ్ మ్యాప్ రూపొందించాలని బయో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసి టెండర్లు పిలవాలని స్వచ్ఛ ఆటో లలో తడి పొడి చెత్తను వేరు గా ఉంచడానికి వీలుగా కంపార్ట్మెంట్ లు ఉండేలా చూడాలని పొడి చెత్తను డి ఆర్ సి సి లకు తరలించడం మిగిలిన వ్యర్థాలను ఐ టి సి కి పంపించేలా చూడాలని పాఠశాలలు ఎన్ జీ ఓ ల సహకారం తో చెత్త నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి తడి పొడి చెత్తను వేరు గా అందించడం పై ప్రజల్లో చైతన్యం అవసరం అని మోడల్ వార్డు లో శానిటేషన్ చేపట్టే క్రమం లో స్వయం సహాయక బృందాలు ఆర్ పి ల సహకారం తో వారం రోజుల ముందు నుండే కరపత్రాలు బ్యానర్ల ద్వారా ప్రజల్లో శానిటేషన్ ప్రాధాన్యతను తెలియజేసి స్వచ్ఛందం గా ప్రజలను భాగస్వాములను చేయాలని దశ ల వారిగా డివిజన్ లో శానిటేషన్ పక్కా గా జరిగేలా చూడాలని ఈ సందర్భం గా కమిషనర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా. రాజేష్ ఈ ఈ మహేందర్ సానిటరీ సూపర్వైజర్లు భాస్కర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల సమ్మెకి ప్రభుత్వమే బాధ్యత వహించాలి



**భద్రాచలం నీలగిరి వార్త :**

జీసిసి,సివిల్ సప్లై హమాలీలె వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 1 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు జీసిసి జిల్లా మేనేజర్ సమ్మయ్య,

భద్రాచలం మేనేజర్ జయరాజ్ కి జీసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ,%జ×ుఖ% ఆద్వర్యంలో భద్రాచలంలో సమ్మె నోటీసు అందించారు.ఈ సందర్భంగా %జ×ుఖ% జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ మాట్లాడుతూ 2024 జనవరి 1 నుండి కొత్త రేట్లు అమలులో రావాల్సినదానికి జరగాల్సిన ఒప్పందం చాలా ఆలస్యంగా పది నెలల తర్వాత గత అక్టోబర్ నెల లో జరిగిందని అన్నారు.సివిల్ సప్లై, జీసిసి ఉన్నతాధికారుల సమక్షంలో రేట్ల ఒప్పందం, బోనస్, స్వీట్ బాక్స్ లు, క్లాత్ స్టిచ్చింగ్ ల ఒప్పందం యూనియన్ నాయకత్వానికి, ఉన్నతాధికారులకు మధ్య చర్చలు జరిగి ఒప్పందాలు జరిగాయని, ఈ ఒప్పందాల అమలులో గత 10 నెలల కాలంగా రావాల్సిన వాటన్నింటినీ ఏరియర్స్ రూపం లో ఇస్తామని కూడా అంగీకరించారని అన్నారు.స్వయాన ప్రభుత్వమే చేసిన ఒప్పందాన్ని ప్రభుత్వమే ఉల్లంగించడం ఏమిటని ప్రశ్నించారు.ఈ ఒప్పందం అమలు కోసం గత మూడు నెలలుగా ప్రభుత్వానికి రాయబారాలు చేసినా, దశల వారీగా ఆందోళనలు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. ఈ నేపథ్యంలో అనివార్యమై నిరవధిక సమ్మెలోకి కొత్త సంవత్సరం జనవరి మొదటి తేది నుండే వెళు తున్నామని, సమ్మె కి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.హమాలీ కార్మికుల సమ్మె కి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో జీసిసి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యం,సీఐటీయూ నాయకులు గడ్డం స్వామి,బండారు శరత్ బాబు,హమాలీ యూనియన్ నాయకులు ప్రసాద్,ఉప్పలయ్య,శ్రీను తదితరులు ఉన్నారు.

## ఎగుమతులకు అనుకూలమైన పంటలు పండించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రోజున జిఎం ఇండస్ట్రియల్ సల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు కమిటీ సభ్యులు పాల్గొనడమైనది.ఈ కమిటీ సవేశంలోహా హైద్రాబాదు నుండి రీజినల్ అధారిటీహాడైరెక్టర్ ఆఫ్ జనరల్‌హాఫోరెన్ ట్రెడర్స్ శైలజ, మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ డిపార్ట్మెంట్ నుండి శ్రీనివాసరావు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్పోటర్స్ ఆఫ్‌హాఆర్గనైజేషన్ నుండి కులకర్ణి లు పాల్గొన్న జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కాటన్ సెక్షన్ సెక్రటరీ నాగభూషణ్ , మిరప ఎగుమతి వ్యాపారి సదానందం ఆయా సంబంధిత శాఖల అధికారులు పాల్గొని జిల్లాలో ఫోరెన్ కంట్రీలకు ఎగుమతి చేయుటకు అనువైన పంటల సాగు చేసే విధానాల పైన సమీక్షించనైనది. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎగుమతులకు అనుకూలమైన పంటలు మిరప,కాటన్, మామిడి , తదితర పంటలు పండించుటలో కమిటీలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించుటకు దిశ నిర్దేశం చేయనైనది.ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎగుమతి చేయుటకు అనువైన పంటలు వేసేందుకు రైతులకు అవగాహన కల్పించి ఎగుమతులను పెంచాలని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, నాబార్డ్ డిడి యం రవి, ఎడిటెక్స్ టైల్ పాల్గొన్నారు.

## ఫలించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మంత్రి కొండా సురేఖల కృషి





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ స్టేషన్ రోడ్ లోని కృష్ణ కాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ లకు నూతన బిల్డింగ్ నిర్మాణం.ఇచ్చిన మాటకు కట్టుబడి కొత్త భవన నిర్మాణానికి కృషి చేసిన మురళీధర్ రావు.మంత్రి కొండా సురేఖ చొరవతో త్వరలో సాకారమవనున్న విద్యార్థుల కల.రూ. 5.98 కోట్ల సిఎస్ఆర్( కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటి) నిధులతో రూపుదాల్చనున్న నూతన భవనం.అంచనా ప్రణాళికలను సిద్ధం టిజిఈడబ్ల్యుఐడిసి. హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులు.సెక్రటేరియట్ లో మంత్రి సురేఖ ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శరదృతి, హై స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా మురళీధర్ రావు గారి ప్రత్యేక చొరవతో వరంగల్ జిల్లా స్టేషన్ రోడ్ లోని కృష్ణ కాలనీలో వున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ లకు త్వరలో నూతన బిల్డింగ్ కాంప్లెక్స్ రూపుదిద్దుకోనుంది. గత ఆగస్టు నెలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ ను తనిఖీ చేసిన మురళీధర్ రావు గారు 70 ఏళ్ళకు పైగా సేవలందిస్తూ వస్తున్న ఆ విద్యాలయాలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. గోడలు, తరగతి గదులు మన్నికను కోల్పోయి, పెచ్చులూడి, వర్షపు నీటి నిల్వతో దుస్థితికి చేరుకున్న తీరును, విద్యార్థుల పడుతున్న బాధలను స్వయంగా తెలుసుకుని, పాత బిల్డింగ్ స్థానంలో నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టి, విద్యార్థులను కష్టాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు.

ఈ దిశగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ స్వయంగా దృష్టి సారించి, కార్యాచరణను ప్రారంభించారు. ఇందుకు అవసరమైన నిధులను సిఎస్ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటి) ద్వారా సమీకరించి, త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకుగాను కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ. 4.5 కోట్లు, హై స్కూల్ నిర్మాణానికి రూ. 1.48 కోట్లతో మొత్తం రూ. 5.98 కోట్లతో వీటి కోసం నూతన భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ (%ు+జుఔ×ణజ%) అంచనా ప్రణాళికలను సిద్ధం చేసింది. సిఎస్ఆర్ నిధులను సమీకరించిన వెంటనే నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కొత్త బిల్డింగ్ నిర్మాణంతో తమ సమస్యలు తీరనుండటంతో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇచ్చిన మాటకు కట్టుబడి నాలుగు నెలల్లోనే నూతన బిల్డింగ్ నిర్మాణానికై మడమతిప్పకుండా కృషి చేసి, తమ కలను సాకారం చేసిన మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు, మంత్రి సురేఖ దంపతులకు విద్యార్థులు, వరంగల్ తూర్పు ప్రజలు రుణపడి వుంటారని వారంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు. నూతన బిల్డింగ్ నిర్మాణం దిశగా కార్యాచరణను వేగవంతం చేసినందుకుగాను ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శరదృతి, హై స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ కుమార్ హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో మంత్రి కొండా సురేఖ ని వారి కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంతో పాటు, వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూనే వుంటామని మంత్రి సురేఖ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దే దిశగా పట్టుబట్టి ఒక్కో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతూ, వరంగల్ ఖ్యాతి విశ్వవ్యాప్తం అయ్యేలా శ్రమిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ 11 విజయవంతం చేద్దాం




**పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ ఎం రవి**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం రోజున సుబేదారిలోని అసంత భవన్ నందు వరంగల్ పోలీస్ కమిషనరేట్ మరియు ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమంలో భాగంగా జనగాం వరంగల్ హనుమకొండ జిల్లాలలోని వివిధ శాఖల అధికారులతోనూ ఎన్జీవోలతోనూ సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశమునకు యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ డీసీపీ ఎం రవి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తప్పిపోయిన బాలలు బాల కార్మికులు హింస గురైన బాలలు వివిధ రకాల పిల్లలను చేరదీయడానికి ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముష్కరణ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని.దానిలో భాగంగానే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జనవరి ఒకటో తారీకు నుంచి జనవరి 31 తారీకు వరకు వరంగల్ హనుమకొండ జనగాం పోలీస్ కమిషనర్ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు వివిధ ప్రభుత్వ శాఖలు మరియు %చీ+=% సంస్థల ప్రతినిధులతో కలుపుకొని ఒక టీముగా 18 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలను సంరక్షించడానికి ఈ యొక్క 30 రోజుల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలు, హింస గురైన పిల్లలు భిక్షాటన చేయుచున్న పిల్లలు , అక్రమ రవాణా ,అనే తదితర అంశాల పట్ల పనిచేస్తూ వారిని రెస్క్యూ చేసి సంబంధిత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక పిల్లల హింసించిన వారిని పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.కాబట్టి గత పది సంవత్సరాలుగా సమిష్టి కృషితో దాదాపు 3,500 పిల్లలను సంరక్షించడం, రక్షించడం జరిగిందని ఈ రానున్న ఈ జనవరి మాసం మొత్తం కూడా అందరము కలిసి పనిచేసే ఈ యొక్క ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేసి నిరాదరణ గురైన బాలలను సంరక్షించుటలో ముఖ్య భూమిక పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హాజరైన హన్మకొండ జిల్లా వైద్యాధికారి అప్పయ్య మాట్లాడుతూ పిల్లల ఏజ్ డిటర్మినేషన్లో గాని పిల్లల్ని రిస్క్ చేసిన క్రమంలో వారు కావలసిన వైద్య సదుపాయాలు అందించడానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాజరైన సిఐడి డిఎస్పి జితేందర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలు వారి వారి విధి విధులకు అనుగుణంగా సమన్వయంతో పనిచేయాలని పూర్తి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ కే వసుధ, హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ కె దామోదర్ ,జనగాం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఉప్పలయ్య ,వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాల బాలల సంరక్షణ అధికారులు శ్రీదేవి, ప్రవీణ్ కుమార్, రవికాంత్ తో పాటు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ చైల్డ్ అడ్వకేసి ఫోరం చైర్మన్ ఫాదర్ కోసి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్లు, శ్వేతా, భాస్కర్ రవికుమార్, వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాలలోని తొమ్మిది పోలీస్ డివిజనల్ నుండి ఎస్సైలు, కానిస్టేబుల్స్ తోపాటు వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాల నుండి పోలీస్ లేబర్ డిపార్ట్మెంట్ ,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కార్మిక శాఖ అధికారులు , ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, మై చార్జెస్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను క్రాంతి చేరేంజీవో కోఆర్డినేటర్ పి శిరీష ఆంటిమెంట్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది శ్రీనివాస్ సోమియోద్దీన్ రామారావు భాగ్యలక్ష్మి, సంస్థ ఫీడ్లు కోఆర్డినేటర్ ఈ సుదర్శన్ మేనేజర్ ఎం అజయ్ కుమార్ తదితరులు సుమారు వందమంది పాల్గొనడం జరిగింది.

## దేశ ప్రజానీకానికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఎంపీ రవిచంద్ర**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర తెలంగాణ వాసులు, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.నూతన సంవత్సరం-2025 ఆరంభం సందర్భంగా వేడుకలను ప్రశాంతంగా, ఆనందంగా, ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవలసిందిగా,మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని యువతకు ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.కొత్త ఆలోచనలు, ఆకాంక్షలు,సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, నిబద్ధత,పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఎంపీ వద్దిరాజు యువతను కోరారు. కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో తులతూగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎంపీ రవిచంద్ర అభిలషించారు.

## లెప్రసీ వారికి రగ్గులు అందజేసిన లయన్స్ క్లబ్



**ఖమ్మం, నీలగిరి వార్త, డిసెంబర్ 31:**

చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని లెప్రసీ వ్యాధిగ్రస్తులను లయన్స్ క్లబ్ మానవత దృక్పథంతో ఆదుకుంది. స్థానిక వరంగల్ క్రాస్ రోడ్ లోని లెప్రసీ కాలనీలో లెప్రసీ వ్యాధిగ్రస్తులు నిద్ర సమయంలో కప్పుకోవడానికి సరియైన దుప్పట్లు లేకపోవడంతో చలికి వణికి పోతున్నారు. విషయం తెలుసుకున్న ఖమ్మం లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు లయన్స్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు మంగళవారం వారు ఆ కాలనీని సందర్శించి లెప్రసీ వ్యాధిగ్రస్తులకు రగ్గులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్స్ క్లబ్ సభ్యులు డిపిసి రావు, లయన్ దుర్గా నాగేశ్వరరావు, ఎన్ ఎం ఓ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క

**డేర్ కళాశాలను అభినందించిన నెహ్రూ యువ కేంద్రం**




**ఖమ్మం రూరల్, నీలగిరి వార్త డిసెంబర్ 31:**

అమ్మ పేరు మీద ఒక మొక్క అనే నినాదంతో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో డేర్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాలలో విద్యార్థులు మొక్కలు నాటారు. జిల్లా యువ అధికారి బుక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ అధికారి కామర్తపు భానుచందర్ సహకారంతో ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం నందు గల దరిపల్లి అనంతరాములు కళాశాల, కొణిజర్ల, బొనకల్లు మండలాల్లో మొక్కలు నాటారు. ఇందుకు సహకరిచినందుకు ధరిపల్లి అంతరాములు కళాశాల ప్రిన్సిపల్‌డా.డికిరణ్‌కునెహ్రూయువ కేంద్రవారుకృతజ్ఞతలు తెలియజేసారు.

## ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**భద్రాచలం నీలగిరి వార్త :**

ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బివి రమణారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలుపుతూ కేకులు కట్ చేశారు అనంతరం సభ్యులందరకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఐటిసి డైరీ స్వీట్ బాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గిరిప్రసాద్, కోడూరు సత్యనారాయణ, పోకల శ్రీనివాసరావు, కుప్పాల నాగరాజు, సత్యానంద్, ఎర్రంశెట్టి కృష్ణ, దిలీప్ బందు కిరణ్ మరియు సభ్యులందరూ పాల్గొన్నారు.